News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :225 | ఖమ్మం | గురువారం సెప్టెంబర్ 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బెట్టింగ్ యాప్స్ పై సీఐడీ ఫోకస్.. 8 మంది అరెస్ట్.. బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్..



బెట్టింగ్ యాప్స్ కేసులో దేశవ్యాప్తంగా తెలంగాణ సీఐడీ సెన్సేషన్ ఆపరేషన్ చేపట్టింది. గుజరాత్, రాజస్థా న్, పంజాబ్ రాష్ట్రాల్లోని ఆరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది . ఆరు బృందాలతో ఆపరేషన్ చేపట్టి 8 మంది

వివరాలు 2లో..

## కేటీఆర్.. పదేళ్లలో ఏం చేశావో ప్రజలకు సమాధానం చెప్పు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?పై మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచామని కేటీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ హైదరాబాద్?లో ఎక్కడికెళ్లినా

వివరాలు 2లో..



# బీసీ రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో కృషి

- సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం
- సీడబ్ల్యూసీ మీటింగ్ షురూ
- హాజరైన ఏఐసీసీ చీఫ్ ఖర్గే, రాహుల్
- తెలంగాణ నుంచి సీఎం రేవంత్, పీసీసీ
- చీఫ్, మంత్రి దామోదర తదితరులు
- వివిధ రాష్ట్రాల నుంచి 170 మంది నేతలు హాజరు
- బీహార్ ఎన్నికలపైనే ప్రధానంగా దృష్టిపెట్టిన కాంగ్రెస్

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం బిహార్‌లోని పట్నాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంతో పాటు కమిటీ శాశ్వత ఆహ్వానితులు మంత్రి దామోదర్ రాజనర్సింహ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన 'ఓట్ చోర్– గద్దీ ఛోడ్' నినాదంతో చేపట్టిన కార్యక్రమాన్ని తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీలకు 42 రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ఆయన సమావేశంలో వివరించినట్లు సమాచారం.

### అక్రమంగా అధికారంలోకి భాజపా

ఎన్నికల కమిషన్ అండతో కేంద్రంలో భాజపా మూడోసారి అక్రమంగా అధికారంలోకి వచ్చిందని ప్రజలు నమ్ముతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "ఎన్నికల కమిషన్‌పై, భాజపాపై రాహుల్ గాంధీ పకడ్బందీ సాక్ష్యాలతో వేసిన 'ఓట్ చోరీ బాంబులు' బాగా పేలాయి. ప్రజా పోరాటంలో

వివరాలు 2లో..

## తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు

- వారిని తరిమికొట్టేదాకా నాటి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోవాలి: కేటీఆర్ పిలుపు
- వేడుకలకు హాజరైన మహిళలకు నమస్కరిస్తున్న కేటీఆర్, పక్కన తలసాని



మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పీపుల్స్ ప్లాజాను బతుకమ్మ ప్లాజాగా మార్చుకుందామని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించిన వారిని ఇక్కడి నుంచి తరిమికొట్టేదాకా, మళ్లీ బతుకమ్మను పెట్టే దాకా నాటి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'బతుకమ్మ సంబరాలు' నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్.. బతుకమ్మ ఆడేందుకు వచ్చిన ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని అద్భుతంగా ఏర్పాటుచేశారని హైదరాబాద్ నగర భారత రాష్ట్ర సమితి నాయకత్వానికి అభినందనలు తెలిపారు. మన భాష, మన సంస్కృతిని సగౌరవంగా ముందుకు తీసుకెళ్దామన్నారు. తెలంగాణ బిడ్డ దుబ్బాకలో ఉన్నా..

వివరాలు 2లో..

## లద్దాఖ్‌లో హోదా ఉద్యమం: హింసాత్మక ఘర్షణలు.. కాల్పుల్లో నలుగురి మృతి



- లద్దాఖ్‌లో హింసాత్మకంగా మారిన రాష్ట్ర హోదా ఉద్యమం
- లెహ్ పట్టణంలో పోలీసుల కాల్పుల్లో నలుగురు పౌరుల మృతి
- నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర ఘర్షణలు
- బీజేపీ కార్యాలయం, పలు వాహనాలపై ఆందోళనకారుల దాడి
- అక్టోబర్ 6న కేంద్రంతో చర్చలు జరగనుండగా హింసాత్మక ఘటనలు
- రెండు వారాలుగా సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష


వివరాలు 2లో..

లద్దాఖ్‌లో ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న శాంతియుత ఆందోళనలు హింసాత్మక రూపం దాల్చాయి. ఈ రోజు లెహ్ పట్టణంలో నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య జరిగిన తీవ్ర ఘర్షణల్లో నలుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు.రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలన్న డిమాండ్లతో ఆందోళనకారులు ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వందలాది మంది వీధుల్లోకి వచ్చి నిరసన చేపట్టగా, అది కాస్తా హింసకు దారితీసింది. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణకు దిగడమే కాకుండా, స్థానిక బీజేపీ కార్యాలయంపైనా, పోలీసు వాహనంతో సహా పలు వాహనాలపైనా దాడికి పాల్పడినట్లు సమాచారం. లద్దాఖ్ హోదా ఉద్యమంలో హింస చెలరేగడం ఇదే తొలిసారి.అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వంతో లద్దాఖ్ ప్రతినిధులు చర్చలు జరపాల్సి ఉండగా, ఈ హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇదే డిమాండ్లతో

## టీచర్ల సర్దుబాటుపై మీనమేషాలు

### 13 జిల్లాల్లో పూర్తికాని ప్రక్రియ

### ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి కాకపోవడంతో అనేకచోట్ల టీచర్ల కొరత నెలకొంది. ఉపాధ్యాయుల పదోన్నతులు పూర్తయి నెల కావొస్తున్నా టీచర్ల సర్దుబాటుపై

వివరాలు 2లో..

## పక్క రాష్ట్రాల ప్రయోజనాలే ఎక్కువా?



ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు

కాంగ్రెస్ ప్రభుత్వానికి సొంత రాష్ట్రం కంటే పక్క రాష్ట్ర ప్రయోజనాలే ఎక్కువా? అని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఓ వైపు ఏపీ ప్రభుత్వం బనకచర్ల నుంచి గోదావరి జలాలను తరలించుకుపోవాలని ప్రయత్నిస్తున్నా..

వివరాలు 2లో..

## వారిని నేను ఆహ్వానిస్తున్నా:

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

- రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పని చేసి విజయం సాధించామన్న కవిత
- తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం అందరం కలిసి సాగుదామని పిలుపు
- జాగృతిలో చేరే కొత్తవారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ

వివరాలు 2లో..



## కొత్త హైకోర్టుకు భూమి పూజ

### మూడేళ్లలో పూర్తి చేయాలి అన్నది లక్ష్యం

### రంగారెడ్డి జిల్లా బుద్వేలులో 100 ఎకరాల్లో నిర్మాణం



రంగారెడ్డి జిల్లా బుద్వేలులో 100 ఎకరాల్లో చేపట్టిన తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ బుధవారం భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం అవసరాలకు సరిపడా లేకపోవడంతో హైకోర్టు విజ్ఞప్తి

వివరాలు 2లో..

## ఆరోగ్య సంరక్షణ రంగ హబ్‌గా హైదరాబాద్




ఆరోగ్య సంరక్షణ రంగ హబ్‌గా హైదరాబాద్ రూపాంతరం చెందుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాయదుర్గంలోని సత్వా నాలెడ్జ్ పార్కులో అమెరికాకు చెందిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థకు చెందిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను బుధ వారం ఆయన ప్రారంభించి,

వివరాలు 2లో..

# కేటీఆర్.. పదేళ్లలో ఏం చేశావో ప్రజలకు సమాధానం చెప్పు

- మొదటి పేజి తరువాయి

20 ఏళ్ల నుంచి మాకు వరద నీటి సమస్య ఉందని పబ్లిక్ చెబుతున్నారు. ఇదేనా బీఆర్ఎస్ పెంచిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ అని ప్రశ్నించారు. పదేళ్లలో ఏం చేశాడో కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మంత్రి వివేక్. కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి తెలంగాణను అప్పులు పాలు చేశారని విమర్శించారు.

బుధవారం (సెప్టెంబర్ 24) కృష్ణానగర్?లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్చార్జ్ విశ్వనాథన్, మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి.. జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. కృష్ణా నగర్?లో వరద నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఇద్దరు ఇంజనీర్ నిపుణులను నియమించి సమస్య పరిష్కారం కోసం ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.

జూబ్లీహిల్స్?లో కూల్చివేతలు చేపట్టేందుకు హైడ్రా జేసీబీలు పెట్టుకొని రెడీగా ఉందంటూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు సూచించారు.

జూబ్లీహిల్స్ బై పోల్ కోసమే బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ముందుండటంతో ఫ్రస్టేషన్?లో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# టీచర్ల సర్దుబాటుపై మీనమేషాలు

- మొదటి పేజి తరువాయి

13 జిల్లాల యంత్రాంగాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. దీంతో కొన్నిచోట్ల విద్యార్థులు తమ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలంటూ జిల్లా కేంద్రాలకు వచ్చి కలెక్టర్లకు విన్నవిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో కలెక్టర్లే పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి.

**విద్యాశాఖ నిర్లక్ష్యం...!**

ప్రస్తుత విద్యాసంవత్సరంలో జులై 15 లోపు ఉపాధ్యాయుల సర్దుబాటును పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. అయితే, ఆ తరువాత పదోన్నతులు ప్రారంభం కావడంతో అనేక జిల్లాల్లో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. పదోన్నతుల తరువాత జరపాలని భావించారు. ప్రాథమిక పాఠశాలల్లోని దాదాపు 3,500 మంది ఎస్‌జీటీలు ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొంది... బదిలీలపై వెళ్లారు. దాంతో ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తలెత్తింది. తక్కువ మంది విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు అధికంగా ఉండటం, అవసరమైన బడుల్లో లేకపోవడం ప్రధాన సమస్య. దీనికి పరిష్కారంగా టీచర్లను తాత్కాలికంగా సర్దుబాటు చేయాల్సి ఉంది. పదోన్నతులు పూర్తయి నెల రోజులు కావొస్తున్నా... ఇప్పటికీ ఆదిలాబాద్, యాదాద్రి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, నిర్మల్, భూపాలపల్లి, జనగామ, కరీంనగర్, సంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో ఈ ప్రక్రియ పూర్తికాలేదు. విద్యాశాఖ ఉన్నతాధికారులు సైతం ఈ సమస్యను పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. పలు జిల్లాల్లో తొలుత పదోన్నతులకు ముందు ఉపాధ్యాయుల సర్దుబాటుకు ఆదేశాలిచ్చినా... వారిలో 60-70 శాతం మందే చేరారు. మిగిలినవారు ప్రజాప్రతినిధుల ద్వారా అధికారులపై ఒత్తిడి చేయించి ప్రస్తుతం పనిచేస్తున్న బడుల్లోనే కొనసాగారు.

**ఐఏఎస్‌లు డీఈఓలుగా ఉన్నచోటా...**

ఆదిలాబాద్, జనగామ జిల్లాల్లో డీఈఓలుగా ఐఏఎస్ అధికారులైన అదనపు కలెక్టర్లు ఉన్నారు. అయినా టీచర్ల సర్దుబాటు

పరిస్థితిలో మార్పు లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఉదాహరణకు జనగామ జిల్లాలో దాదాపు 80 మందిని సర్దుబాటు చేయాల్సి ఉంది. ఆ జిల్లాలోని నర్మెట్ట మండలం వెల్దండ ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులున్నారు. ఇద్దరు టీచర్లలో ఒకరు పదోన్నతిపై బదిలీ అయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తయాస్వాడ ప్రాథమిక పాఠశాలలో 28 మంది విద్యార్థులుండగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేవారు. ఇప్పుడు ఒక్కరే మిగిలారు. సర్దుబాటు పూర్తయిన జిల్లాల్లోనూ కొన్నిచోట్ల టీచర్ల కొరత ఉండటం గమనార్హం. ఉదాహరణకు జగిత్యాల అర్బన్ మండలం బీట్ బజార్ ప్రాథమిక పాఠశాలలో గతంలో 63 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు పనిచేసేవారు. ఇప్పుడు ఒక్కరే ఉన్నారు.

# వారిని నేను ఆహ్వానిస్తున్నా

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో కృషి

- మొదటి పేజి తరువాయి

భాజపాపై కాంగ్రెస్ నైతిక విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చర్యలు తీసుకుని దేశానికి రోల్ మోడల్‌గా నిలిచింది" అని ఆయన చెప్పారు.


**డీసీసీ అధ్యక్షుల నియామకాలపై నేడు పరిశీలకులతో సమావేశం**

జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుల నియామకాల కోసం ఇప్పటికే పలు రాష్ట్రాలకు పరిశీలకులను నియమించిన ఏఐసీసీ... వారికి దిశానిర్దేశం చేసేందుకు గురువారం ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. తెలంగాణకు నియమితులైన 22 మంది పరిశీలకులు దీనికి హాజరు కానున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపారు. దసరా అనంతరం అక్టోబరు 4 నుంచి క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని పరిశీలకులకు పార్టీ ఇప్పటికే సూచించింది. డీసీసీ అధ్యక్ష పదవుల కోసం ఒక్కో జిల్లాకు ముగ్గురు అభ్యర్థుల పేర్లను పరిశీలకులు సిఫార్సు చేయాలి. వారిలో ఒకరిని ఏఐసీసీ ఎంపిక చేస్తుంది.

# పీఎఫ్ డబ్బులు ఇక ఏటీఎం నుంచే.. ఉద్యోగులకు త్వరలో కొత్త సౌకర్యం!

- పీఎఫ్ ఖాతాదారులకు త్వరలో ఏటీఎం విత్‌డ్రా సౌకర్యం
- వచ్చే ఏడాది జనవరి నుంచి సేవలు ప్రారంభించే అవకాశం
- అక్టోబర్ బోర్డు సమావేశంలో దీనిపై తుది నిర్ణయం
- డెబిట్ కార్డు తరహాలో ప్రత్యేక కార్డు జారీ చేయనున్న ఈపీఎఫ్ఓ
- అత్యవసర సమయాల్లో నగదు కోసం సులభమైన మార్గం




కోట్లాది మంది ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్ఓ) చందాదారులకు ఒక శుభవార్త. అత్యవసర సమయాల్లో పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు తీసుకున్నట్లే, ఇకపై ఏటీఎంల ద్వారా నేరుగా పీఎఫ్ నగదును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ కొత్త విధానం 2026 జనవరి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు (సీబీటీ) అక్టోబర్ రెండో వారంలో సమావేశం కానున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో ఆమోదం లభించిన వెంటనే, కొత్త సేవలను ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుంది.

వాస్తవానికి ఈ సదుపాయాన్ని ఈ ఏడాది జూన్‌లోనే తీసుకురావాలని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తొలుత భావించింది. దీనికి అవసరమైన ఐటీ మౌలిక సదుపాయాలను కూడా సిద్ధం చేసింది. అయితే, నగదు ఉపసంహరణపై పరిమితి విధించకపోతే, భవిష్య నిధి అసలు లక్ష్యం దెబ్బతింటుందనే ఆందోళనలు బోర్డు సభ్యుల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే విత్‌డ్రా లిమిట్‌పై స్పష్టత ఇచ్చేందుకు ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. అక్టోబర్ సమావేశంలో ఈ అంశంపైనే ప్రధానంగా చర్చ జరగనుంది. ఈ సేవలు అందుబాటులోకి వస్తే, ఈపీఎఫ్ఓ తన చందాదారులకు ఏటీఎం డెబిట్ కార్డు తరహాలోనే ఒక ప్రత్యేక కార్డును జారీ చేస్తుంది. ఈ కార్డు ఉపయోగించి చందాదారులు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా నేరుగా ఏటీఎం కేంద్రానికి వెళ్లి డబ్బులు తీసుకోవచ్చు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సేవలను అమలు చేయడానికి బ్యాంకులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కార్మిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే చర్చలు జరిపింది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓలో 7.8 కోట్ల మంది ఖాతాదారులు ఉండగా, వారి ఖాతాల్లో సుమారు రూ.28 లక్షల కోట్లు జమ అయి ఉన్నాయి. సీబీటీ సమావేశంలో తుది నిర్ణయం వెలువడిన తర్వాత విత్‌డ్రాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వెలువడనున్నాయి.

# తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు

- మొదటి పేజి తరువాయి

దుబాయ్‌లో ఉన్నా.. అమీర్‌పేటలో ఉన్నా.. అమెరికాలో ఉన్నా.. ఖైరతాబాద్‌లో ఉన్నా.. ఖతార్లో ఉన్నా.. బతుకమ్మ ఉత్సవాలు గొప్పగా చేసుకోవాలనే లక్ష్యంతోనే కేసీఆర్ నాయకత్వంలో ప్రజలంతా కొట్లాడి నాడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. ఈ క్రమంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. నాడు తెలంగాణ యాసలో ఒక్క పాట కూడా ఉండేది కాదని, నేడు పరిస్థితి పూర్తిగా మారిందని పేర్కొన్నారు. వేడుకల్లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, లక్ష్మారెడ్డి, కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పక్క రాష్ట్రాల ప్రయోజనాలే ఎక్కువా?

- మొదటి పేజి తరువాయి

మరోవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై కర్ణాటక ప్రభుత్వం కసరత్తు చేస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎవరికి తోచినట్లుగా వారు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. జులై 14, 2014న కృష్ణాలో తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపు అన్యాయమని కేంద్రానికి లేఖ రాశాం. మేం ఆనాడు ఒప్పుకొని ఉంటే.. సెక్షన్ 3 కోసం ఎందుకు కొట్లాడేవాళ్లం? సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించేవాళ్లం? సమ్మక్కసాగర్ బ్యారేజీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఇప్పటికైనా ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనం వీడాలి' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# లద్దాఖ్‌లో హోదా ఉద్యమం: హింసాత్మక ఘర్షణలు.. కాల్పుల్లో నలుగురి మృతి

- మొదటి పేజి తరువాయి

ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ గత రెండు వారాలుగా నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే.

2019లో జమ్మూకశ్మీర్ నుంచి విడదీసి లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత, అక్కడి ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. తమ భూమి, సంస్కృతి, వనరులకు రక్షణ లేకుండా పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బౌద్ధులు అధికంగా ఉండే లెహ్, ముస్లింలు అధికంగా ఉండే కార్గిల్ ప్రాంతాలకు చెందిన రాజకీయ, మతపరమైన బృందాలు కలిసికట్టుగా పోరాటం చేస్తున్నాయి. ఈ డిమాండ్లపై కేంద్రంతో పలు దఫాలు చర్చలు జరిగినా అవి విఫలమయ్యాయి. ఈ ఏడాది మార్చిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశం కూడా అర్ధాంతరంగా ముగిసింది. లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసి తప్పు చేశానని, రాష్ట్ర హోదా డిమాండ్‌ను తిరస్కరించారని హోంమంత్రి తమతో అన్నట్లుగా సమావేశంలో పాల్గొన్న ఒక నాయకుడు ఆరోపించారు. తాజా హింసాత్మక ఘటనలతో లద్దాఖ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# కొత్త హైకోర్టుకు భూమి పూజ

- మొదటి పేజి తరువాయి

మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి 100 ఎకరాలు కేటాయించిన విషయం విదితమే. రూ.1,550 కోట్ల అంచనాతో భవన నిర్మాణ కాంట్రాక్ట్‌ను డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ దక్కించుకుంది. మూడేళ్లలోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు కంపెనీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. భూమి పూజ అనంతరం ప్రధాన న్యాయమూర్తి.. కేటాయించిన స్థలం నలుమూలలా తిరిగి పరిశీలించారు. ప్రధాన న్యాయమూర్తితోపాటు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్యాం కోశీ, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, డీఈసీ ఇన్‌ఫ్రా ఎండీ అనిరుధ్ గుప్త, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ రంగ హబ్‌గా హైదరాబాద్

- మొదటి పేజి తరువాయి

మాట్లాడారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో అమెరికా, యూకేలో 190 ఆసుపత్రులు, 2,500 కేర్ సెంటర్లు కొనసాగుతున్నాయి. 3.16 లక్షల మంది పనిచేస్తున్న ఈ సంస్థ అమెరికా వెలుపల తన తొలి జీసీసీని నగరంలో ఏర్పాటు చేయడం ఇక్కడి మౌలిక సదుపాయాల ఔన్నత్యానికి నిదర్శనం. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా ఎదుగుతోంది. ప్రపంచస్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఔషధ సంస్థలు ఇప్పటికే నగరంలో ఉన్నాయి. గతేడాది 70 జీసీసీలు ఏర్పాటు కావడంతో వాటి సంఖ్య 400కు చేరింది' అన్నారు. హెచ్1బీ వీసా విషయంలో విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ.. కేంద్రం దౌత్యపరమైన చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్‌సీఏ జీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలి మాట్లాడుతూ.. 4,28,000 చదరపు అడుగుల్లో ఏర్పాటు చేసిన జీసీసీలో ప్రస్తుతం 1,200 మందికి ఉపాధి కల్పించామన్నారు.

# బెట్టింగ్ యాప్స్ పై సీఐడీ ఫోకస్.. 8 మంది అరెస్ట్.. బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్..

- మొదటి పేజి తరువాయి

ఆపరేటర్లను అరెస్టు చేసింది. వీరంతా ఆరు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను వాడినట్లు అధికారులు గుర్తించారు. తాజ్ 007, ఫెయిర్ ప్లే లైవ్, ఆంధ్ర 365 బెట్టింగ్, వీఎల్ బుక్, తెలుగు 365, యస్ 365 యాప్ ను ఈ ముఠా నిర్వహిస్తోంది. బెట్టింగ్ యాప్ ఆపరేటర్లు పబ్లిక్ నుంచి కోట్ల రూపాయలు దోచుకున్నట్లు తేల్చారు. తనిఖీల్లో భాగంగా భారీగా డేటాతో పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్ చేసిన అధికారులు ఈమెయిల్ ఐడీలు, ఫోన్ నంబర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన సూత్రధారులు విదేశాల్లో ఉన్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్ వ్యవహారంలో సీఐడీ దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు అధికారులు. మిగిలిన నిందితుల కోసం సిట్ బృందం ముమ్మరంగా గాలింపు చేపట్టిందని తెలిపారు అధికారులు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి.....!

- ఐటిడిఏ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన ఐ టి డి ఏ ముందు ధర్నా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24,** ఐఏఎస్ అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు పైనుంచి రహదారి అత్యంత అధ్వానంగా తయారైన పట్టించుకునే నాధుడు లేదని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అద్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్ద వెల్లబోసుకున్నారని అన్నారు. 43 గిరిజన మండలాలకు జవాబు దారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంత అద్వానంగా తయారైతే మారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓనే ఉన్న నేపథ్యంలో వెంటనే పంచాయతీ నిధులతోనైనా ఐటీడీఏ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం....!

ఐటీడీఏ ఏఓ.....

ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు
నాదెండ్ల లీలావతి పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ జీవనజ్యోతి ఎస్ అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఆది పోసి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పిల్ల ఎంకన్న ఎం సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అనసూయ కు నివాళులార్పించిన న్యాయమూర్తి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24,** హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసా చారి మాతృమూర్తి గారైన దివంగత పూసాల అనసూయ మొదటి వర్ధంతి సందర్భంగా భద్రాచలం న్యాయ మూర్తి శివ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఎపిపి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనసూయ కుటుంబం, ఆమె చేసిన సేవలు, గొప్ప వ్యక్తిత్వం స్మరించుకున్నారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు హాజరై అనసూయ కు నివాళు లార్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది ఎం వి రమణారావు, విద్య సాగర్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పలువురు పాల్గొన్నారు.

## జీతాలు తగ్గించి మా నోటి కాడ బువ్వ గుంజుకోవద్దు.

- కాంగ్రెస్ కి ఓట్లు వేసినందుకు జీతాలు తగ్గిస్తారా..
- ఐటిడిఎ కార్యాలయంలో హాస్టల్ వర్కర్ల బిక్షాటన



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 24,** జీతాలు తగ్గించి మా నోటి కాడ బువ్వ గుంజుకోవద్దంటూ గిరిజన హాస్టల్ వర్కర్లు సమ్మెచేస్తున్నారు. సమ్మెలో భాగంగా ఐటిడిఎ లో బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా కమిటి సభ్యులు హీరాల్ మాట్లాడుతూ ఓట్లువేసి కాంగ్రెస్ ని గెలిపించినందుకు మా జీతాలు తగ్గిస్తారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో ఇచ్చిన జీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి జీతాలు తగ్గించాలని నిర్ణయించడం ఎంతవరకు న్యాయమని హాస్టల్ వర్కర్లు ప్రశ్నించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ మరియు గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు జీతాలు తగ్గించే జీవోలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు మా జీతాలు తగ్గిస్తే ఆ అవసరం కచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగమ్మ లక్ష్మీ రామారావు శ్యామల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ....

- బండారు రమేష్
- సిపిఎం రాష్ట్ర నాయకులు.









**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 24.**
మతం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యత సృష్టిస్తుందని భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు

బుధవారం రోజున మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి ఈ సమావేశాలకు హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు

మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ సమస్యపై ఈనెల 27న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు, రైతులు, సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు

ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా కవిడే సురేష్ వ్యవహరించగా, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు, గాజుల ఆంజనేయులు, కల్కూరి రామచంద్రర్, మొగిలిపాక గోపాల్, కొండే కిష్టయ్య, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం, బూడిద మనమ్మ, భీమనబోయిన జంగయ్య, బుగ్గ చంద్రమౌళి, నాయకులు గర్దాసు నరసింహ, పల్సం స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, దొడ్డి బిక్షపతి, రేకల లక్ష్మీనారాయణ, సిర్పంగి శ్రీరాములు, కొండూరు సత్తయ్య, బొద్దు పల్లి బిక్షపతి, శీలం ఇందిర, రాధారపు మల్లేశం, భూమి బాల శంకర్, ఉండాటి పాపయ్య, దేశపాక రవి, రుద్రపల్లి రామలింగం, ఏనుగుల నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## చింతకాని నూతన ఎస్ఐ ని కలిసిన యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన యూత్ ప్రెసిడెంట్ గారకపాటి రాజ్ కుమార్ చింతకాని నూతన సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ నిమర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది .

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి



అంబటి వెంకటేశ్వరరావు
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక %ఢ%విద్యుత్ ప్రణాళిక మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :** ఈరోజు మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలోని మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మత్కేపల్లి గ్రామానికి చెందిన. అమర గాని కనకమ్మ 60.000
పగడాల నందిని 40.500
ఎరకల బోయిన లక్ష్మి38000
బండి జానకమ్మ 32.500
చింతకాని మండలం కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా ఈరోజు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో...
చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
అంబటి వెంకటేశ్వరరావు గారు
చింతకాని మండలం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు
బందెల నాగార్జున్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
కంచం కోటేశ్వరరావు ,బోల్లకొండ రామారావు
సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు మాజీ సర్పంచ్ తిరుపతి అంజయ్య ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్
గోద ప్రసాద్ ,వలమల నాగేశ్వరరావు,వలమల వెంకటరామయ్య,సంకెళ్ల పాపారావు వలమల చెన్నయ్య ఆడెప రామ్మూర్తి ,పగడాల పుల్లయ్య ,అమరగాని గోపి, మొదలగువారు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**సి కే న్యూస్:** బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర అన్నారు. కళాశాలలో విద్యార్థినులు మరియు మహిళా అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలు చేస్తూ, ఉత్సాహంగా ఆడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు

## నాగిలిగొండ గ్రామానికి చెందిన మరియదాసు కు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక%ఢ% విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క భరోసా



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :** చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలోని చాట్ల మరియదాసు, సన్నాఫ్ వీరయ్య ఇల్లు ఇటీవల వర్షాలకి పూర్తిగా పడిపోవడం జరిగింది. మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు జోన్ ఇంచార్జ్ కూరపాటి కిషోర్ మరియదాసు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భట్టి చొరవతో రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని భట్టి హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కవిత, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏపూరి సత్యం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య :** ఎన్ ఎస్ ఎన్ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ బాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి మల్లయ్య ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ మొదటిసారి 1969 ఢిల్లీలో ప్రారంభించారని తదనంతరం దేశవ్యాప్తంగా 37 యూనివర్సిటీలో ప్రారంభించారు .
ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు తామే సంస్థగా ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయులు మార్గదర్శనంలో సమాజ సేవ .జాతీయ అభివృద్ధిలో పాల్గొనడం ఎన్ఎస్ఎస్ ప్రధాన ఉద్దేశం అని వివరించారు.
ఎస్ ఎస్ పి ఓ మల్లయ్య మాట్లాడుతూ 40 లక్షల మంది ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 1,60,000 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని ఎన్ఎస్ఎస్ అనేది భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించబడే సామాజిక సేవా కార్యక్రమం. కోణార్క్ సూర్యదేవాలయం రథచక్రం నుండి తీసుకోవడం జరిగింది అని ఎన్ఎస్ఎస్ నినాదం నాట్ మీ బట్ యు అనేది దీని యొక్క ఆత్మ .
అంటే మనకన్నా సమాజం గొప్పదనే భావన అని వివరిస్తూ
ప్రధాన ఉద్దేశాలు విద్యార్థుల యొక్క సామాజిక బాధ్యతను పెంచడం. సామాజిక సేవా ద్వారా వ్యక్తిత్వ అభివృద్ధి. సమాజంలో సమగ్ర శాంతి మరియు సహర్ధాన్ని ప్రోత్సహించడం. జాతీయ సమైక్యత సామాజిక సామరస్యాన్ని ఆచరించడం అనే భావాలు విద్యార్థులు పెంపొందుతాయని వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఇంట్లో పనిచేయటం అలవాటు చేసుకోవాలని వివరించారు. కళాశాల అధ్యాపకులు కృష్ణార్జున మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల దేశ సేవా కార్యక్రమాలు కూడా పాల్గొనాలని సూచించారు. స్టూడెంట్ కౌన్సిలర్ వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల వాతావరణాన్ని సమాజం అవగాహన చేసుకుని వివరించారు అయ్యప్ప గారు మాట్లాడుతూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని వివరించారు. ఈ జీ ఎం ఓ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు సాధ్యమైనంతవరకు దేశ సేవ కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అల్లు విజయ్ . ఐలేశ్వర్ . వీరాంజనేయులు శ్రీనివాసరావు వేణు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడా స్థలానికి రెండు ఎకరాల భూమి కేటాయించాలని.

ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎమ్మార్వోని. ఎంపీడీవోని సాధారణంగా కలిసి శాలువాతో సన్మానం చేసి గ్రామ సమస్యల పైన వినపత్రం అందజేసిన గంధ మల్ల సాయి కృష్ణ గౌడ్. మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ బ్లాక్ అయి అండర్ డ్రైనేజీ సమస్య ఇబ్బందిగా ఉన్నదని పరిష్కారించాలని. గ్రామంలోని యువతకు క్రీడా ప్రాంగణానికి రెండు ఎకరాల స్థలంకేటాయించాలని గ్రామదేవతలు ముత్యాలమ్మ దేవాలయం నుండి మారెమ్మ గుడి వరకు దారి లేనందున బోనాల సందర్భంగా గ్రామ ప్రజలకు చాలా ఇబ్బంది గా ఉన్నదని. మండల అధికారులకు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.


# పెబ్బేరు పట్టణ అభివృద్ధికి 15కోట్ల నిధులు మంజూరు...




పెబ్బేరు సెప్టెంబర్24 (సి కే న్యూస్)పట్టణాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు తగినట్లుగా నిధులు విడుదల చేస్తోంది.పెబ్బేరు మున్సిపాలిటీని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం జీఒ.ఆర్.టీ. నంబర్ 254 ప్రకారం ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం 15కోట్ల నిధులను మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల నాయకులు బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపట్టి స్థానిక నాయకులు అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఎన్నికల సమయంలో పెబ్బేరు పట్టణానికి వందల కోట్ల నిధులను మంజూరు చేస్తానని చెప్పిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని, పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్లు,డ్రైనేజీలు,పార్కుల నిర్మాణం,పట్టణంలోని కూడళ్ళ అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించనున్నారని తెలిపారు.పట్టణాభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ,మంత్రులు జూపల్లి,వాకిటి శ్రీహరి,ఎంపీ మల్లురవికి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజశేఖర్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,గంధం రంజిత్ కుమార్,రామన్ గౌడ్, ఎండి షకిల్,జగదీశ్వర్ రెడ్డి,సత్యనారాయణ,ధూపం సర్వేష్,రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బ్యాక్టీరియా ఎండకు తెగుల్ని ఆశించిన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయఅధికారులు

# విజయచంద్ర మరియు మానస



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఈరోజు చింతకాని మండలంలోని చింతకాని గ్రామంలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మధిర వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ,

ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,

ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.

ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస మరియు రైతులు పాల్గొన్నారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు అందించడం ప్రభుత్వ లక్ష్యం..

- రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు..
- ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మరియు 24 సభ్యుల ప్రమాణ స్వీకారం...
- 966 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు,
- 19 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 19,02,204 రూపాయల చెక్కుల.
- పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో అశ్వరావుపేట డివిజన్లో కొత్తగా ఏర్పాటు అయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ - ఆత్మ కమిటీ రైతు సంక్షేమానికి ముఖ్యమైన ఘట్టంగా రైతు సలహా కమిటీ చైర్మన్ మరియు 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, 966 ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, అలాగే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 19 లబ్ధిదారులకు 19, 02,204 చెక్కుల పంపిణీ కార్యక్రమం అశ్వరావుపేట శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మరియు 24 సభ్యులు నియామక పత్రాలు అందచేసి, అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ఒక పెద్దాయనకు న్యాయం చేయడం, రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా మరియు భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టంగా చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, గత ప్రభత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త్వరత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని, ప్రతి పేదవాడికి హక్కులు, వసతులు సులభంగా అందించబడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోవటం ఏది చేయగలము ఏది చేయలేము అని అంచనాతో ప్రతి వర్గానికి చెబుతూ పేదవాడి గౌరవానికి భంగం కలగకుండా ఉండేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో బతికే విధంగా పేదవాడికి పూర్తి మద్దతుగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి పేదవారికి మంచి చేసే కార్యక్రమాన్ని ఈనాడు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది పేదవారి ఆత్మగౌరమని వారి భరోసా భద్రత కల్పించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి అందిస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం నుండి ఫౌండేషన్ గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారునికి ఖాతాలో నేరుగా ప్రతి సోమవారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదవారు ఎక్కడా తలదించుకో కూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల పేదవారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ , ఆత్మ కమిటీ చైర్మన్ నియామకం రాష్ట్రంలోనే మొదటిసారిగా అశ్వరావుపేట నియోజకవర్గంలో నిర్వహించబడుతున్నందుకు సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పేదవర్గాల సంక్షేమానికి అవకాశం సృష్టించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించిన చెక్కుల పంపిణీ ద్వారా పేదవర్గాలకు నేరుగా లబ్ధి చేరడం ముఖ్యమని, ఈ అవకాశాలు రైతుల జీవితాలను సుస్థిరంగా మార్చుతాయని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ , కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, ఇళ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, ఆత్మ కమిటీ సభ్యులు పంటల, వ్యవసాయ, చేపల పెంపకం మరియు ఇతర సబ్సిడీ స్కీమ్స్ లో నేరుగా లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం మద్దతు ఇస్తుందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో కొత్త వ్యాపార, ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యల పరిష్కారం, సబ్సిడీ స్కీమ్స్ లో పారదర్శకత, ఇళ్ల నిర్మాణ పథకాల్లో సక్రమ పేమెంట్లు, ఫోన్లు, లాగిన్ లో పెండింగ్ వివరాలు పూర్తిగా క్లియర్ చేయడం మొదలైన అంశాలు పేదవర్గాల సంక్షేమానికి ప్రధాన మార్గదర్శకమని కలెక్టర్ తెలిపారు.

అనంతరం మంత్రి చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ తల్లి



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య : మండల పరిధిలోని నాగులవంచలోని ఎన్. ఎస్. పి క్వార్టర్స్ లో కనకదుర్గమ్మ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ తల్లి. పురోహితులు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పీటలపై అంబటి శాంతయ్య, పద్మ, దంపతులు,అంబటి రాజేంద్రప్రసాద్,శ్రీలక్ష్మి దంపతులు కూర్చున్నారు. కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం బసవయ్య , సామినేని బాబురావు,మద్దినేని వెంకటేశ్వర్లు, అంబటి వెంకటి,తోటకూరి చిన్న,అంబటి సైదేశ్వర రావు, కందర బోయిన తిరపయ్య, తాత శ్రీను, ఆలస్యం రవి, ,అంబటి లచ్చయ్య, రౌతు అప్పారావు వంకాయలపాటి శివ , అంబటి సత్యనారాయణ, నామ రమేష్, నామ నాగ సుధ, కే మా వెంకటేశ్వర్లు, మల్లెల గిరి,కారంగుల రవి ,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కందిమల్ల పుల్లయ్య,చల్లా పురుషోత్తం ,రొయ్యల వెంకట నరసయ్య, కొక్కు నరసింహారావు , చెప్పా సైదులు ,నన్నక నాగేశ్వరరావు ,తన్నీరు వెంకటేశ్వర్లు,తోటకూరి భాస్కర్,జల్ల కోటేశ్వరరావు, మహిళా భక్త బృందం ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుంట లో కార్డెన్ సెర్చ్ ప్రజలకు భరోసా

సెప్టెంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట/ చేగుంట మండల కేంద్రంలో బుధవారం ఉదయం తూప్రాన్ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది 105 మంది మెదక్ ఎస్పీ ఆదేశాల మేరకు చేగుంటలోని ఎన్జీవోస్ కాలనీలో కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది జరిగింది. అలాగే వాహనాలకు సంబంధించిన పత్రాలు తనిఖీలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 69 టు వీలర్స్, రెండు ఆటోలు సరిగా పత్రాలు లేనివి సీజ్ చేసినారు. డి.ఎస్.పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ చేగుంటలో కార్డెనింగ్ అనగా కమ్యూనిటీ కాంటాక్ట్ సెర్చ్ మేము చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే చేగుంట ఇండస్ట్రియల్ ప్రాంతం కాబట్టి, చేగుంటకు బయట నుంచి ఎంతోమంది కొత్త వ్యక్తులు ఉపాధి కోసం వస్తుంటారు వారిలో మంచివారు ఉండవచ్చు, నేరస్తులు ఉండవచ్చు కావున ప్రజలకు భరోసా ఇవ్వడానికి చేయబడింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వాళ్ళు, కొంతమంది నేరస్తులు షెల్టరు తీసుకుని ఉండే పరిస్థితి ఉంటది కాబట్టి, దీనివల్ల షెల్టర్ ఇచ్చిన వాళ్లకు కూడా ఇబ్బంది ఎదురవుతది. అలాగే మీకు తెలియని వ్యక్తులు మీ దగ్గర షెల్టర్ తీసుకొని నేరాలకు పాల్పడవచ్చు, గంజాయి మొదలైన సరఫరా చేసి నేరాలు చేయవచ్చు కాబట్టి వారికి అవగాహన కోసం, అలాగే ఎవరైనా కొత్తగా అద్దెకు ఇంటికి వచ్చిన వాళ్లకి వారి డాక్యుమెంట్లు సరిగా చూసి వారికి అదే ఇవ్వగలరని తెలిపినారు. అలాగే అన్ని అపార్ట్మెంట్లు, బిల్డింగ్ లో సెర్చ్ చేసినాము దీనిలో 69 టూ వీలర్ వెహికల్స్ రెండు ఆటోలకు సంబంధించిన పత్రాలు చూపనివి సీజ్ చేసినాము అని అన్నారు. అలాగే కొంతమంది ప్రజలు వారికి సంబంధించిన సమస్యలను పోలీస్ స్టేషన్కు వచ్చి నేరుగా చెప్పుకోలేనివి కొన్ని ఉంటాయి కాబట్టి మా దగ్గరకు వచ్చి వారి బాధలు మాతోటి పంచుకున్నారు. మాకు ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది ఇలాగే అప్పుడప్పుడు కూడా కార్డెన్ సెర్చ్ చేయాలని మమ్మల్ని వారు కోరినారు. ఈ కార్డెన్ సెర్చ్ ప్రజలకు భరోసా ఇవ్వడం కోసం నిరంతరాయము కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం సబ్ డివిజన్ తూప్రాన్ సిఐ కృష్ణ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట్ రాజ గౌడ్, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు.



## ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలు

సేవా సభ్యులకు లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 24,ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలను పురస్కరించు కొని కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి సూచనల మేరకు బుధవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని రామవరం సేవా సభ్యుల కు, రుద్రంపూర్ సేవా సభ్యులకు, ధన్బాద్ సేవా, గౌతంపూర్ సేవా సభ్యులకు అలాగే లేడీస్ క్లబ్ సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలను ప్రారంభించి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి విచ్చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వారికి తేదీ 27 సెప్టెంబర్ సాయంత్రం 06:30 గంటలకు ప్రగతివనం నందు నిర్వహించే ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలలో బహుమతులు బహుకరించడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే తేదీ.27 సెప్టెంబర్ న జరిగే ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలకు ఉద్యోగులు, మహిళలు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన సింగరేణి సేవ సమితి సభ్యుల కు లేడీస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సేవా అధ్యక్షురాలు తో పాటు పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీతా మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, లేడీస్ క్లబ్ మహిళలు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నాలుగో రోజు బతుకమ్మ





- ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాలతో 4వ రోజు బతుకమ్మ వేడుకలు
- మహిళా మణులతో బతుకమ్మ ఆడి పాడిన %మీాజ%, ఖమ్మం జిల్లా %దీ=నా% పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డి..

సి కె న్యూస్ ప్రతినిధి:నాలుగో రోజు బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో పాటు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, భద్రాద్రి జిల్లా మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దిండిగళ్ళ రాజేంద్ర, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ బెల్లం ఉమా, బొమ్మెర రామ్మూర్తి, వైవి ప్రసాద్, పగడాల నరేందర్ ఇతర పార్టీ ముఖ్య నేతలు..

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మహిళా మహిళా మణులకు బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ వేడుకలను పెద్ద ఎత్తున జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తూ.. మహిళా సోదరీమణులకు అన్ని రకాల సౌకర్యాలతో వేడుకలు నిర్వహిస్తున్న తాతా మధుసూదన్ని అభినందించారు. అనంతరం మహిళా మణులకు ఆడి పాడిన బతుకమ్మ వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు.

వేడుకలలో హాజరైన మహిళా మణులందరికీ ప్రసాదాలను



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





సి కె న్యూస్ ప్రతినిధి,హైదరాబాద్: తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం ఇండోర్ హాల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి సతీమణి వాకిటి లలితా శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లలితా శ్రీహరి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. ఈ పండుగ మన సంప్రదాయాలు, ఆచారాలు, పూర్వీకుల నుండి లభించిన అమూల్యమైన సంస్కృతిని గుర్తుచేస్తుంది" అని అన్నారు.

ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ సతీమణి డాక్టర్ రుచి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సతీమణి హర్షశ్రీ శివసేన రెడ్డి, ఎండి సోనీ బాలాదేవి ఇతరులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ మహిళా ఉద్యోగినులు, కోచ్లు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, క్రీడాకారిణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

# విద్యుత్ షాక్ గురి అయిన కోతికి వైద్యం



సెప్టెంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట : మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కరెంటు షాక్ కి గురైనటువంటి కోతిని స్థానికుల సహాయంతో పశువుల వైద్యాధికారి ద్వార లింగమూర్తి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ వృత్తి మాకు పవిత్రమైనదని ఎప్పుడు ఎక్కడ ఏ జంతువుకి హాని కలిగిన ముందుకు వచ్చి సరైన వైద్య సహాయం అందిస్తానని తెలిపారు.

# జయలక్ష్మి ఎమ్ ఎ ఎమ్ బాధితుల సమావేశం

సి కె న్యూస్ ప్రతినిధి

ఎ.ఎస్. ఎన్. మహిళా కళాశాలలో జయలక్ష్మి ఎమ్ ఎ ఎమ్ బాధితుల సమావేశం జరిగింది. విశ్రాంత తహశీల్దార్ భాస్కర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజయవాడ నుంచి వచ్చిన పెండ్యాల ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ మోసం గురించి చర్చ జరిగినా ఇంతవరకు బాధితులకు న్యాయం జరగలేదు. రాజమండ్రి సిఐడి కోర్టులో నలుగురు అవినీతి మేనేజర్ల మీద కేసులు నమోదైనా ప్రస్తుత బోర్డు వాటి మీద దృష్టి పెట్టలేదు. 2450మంది ఈ సొసైటీలో లోన్ తీసుకుని తిరిగి చెల్లించకపోయినా వారిలో కేవలం 13 మంది మీద మాత్రమే ట్రిబ్యునల్లో కేసులు పెట్టారు. లోన్లు తిరిగి కట్టని వారి నుంచి స్వాధీనం చేసుకున్న ఆస్తుల నుంచి ఏవిధమైన ఆదాయం రాకుండా వాటికి తాళాలు వేసి వదిలేశారు. కాబట్టి ఇటువంటి బోర్డు సభ్యులు తక్షణమే రాజీనామాలు చేసి తప్పుకోవాలని కోరారు.

అమలాపురానికి చెందిన విశ్రాంత లెక్చరర్ భాస్కర్ మీనన్ మాట్లాడుతూ అమలాపురం బ్రాంచ్ నుంచి లోన్లు తీసుకున్న వారంతా పూర్తిగా తిరిగి చెల్లించినా, మిగిలిన బ్రాంచులలో లోన్లు తీసుకున్న తిమింగలాలు తిరిగి చెల్లించకపోవడంతో ఇక్కడి సభ్యులు కూడా బాధపడుతున్నారని అన్నారు.



సమావేశానికి హాజరైన వారిలో నూటికి తొంభై ఐదు శాతం మంది ప్రస్తుత బోర్డు రాజీనామా చేసి, కొత్త బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సుమారు రెండు వందల మంది బాధితులు పాల్గొన్నారు. గుళ్ళపల్లి వెంకట్రామ్, జోషి, వేదనభట్ల కళాపూర్ణారావు, జి. కృష్ణారావు, తురగా చిన్ని, రెహమాన్, ఇళ్ళ నరసింహారావు, రాజ్ కుమార్, మావుళ్ళయ్య, కృష్ణ కామేశ్వర్, అర్జునుడు, డి. నాగ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటిన హోం మంత్రి అనిత



నక్కపల్లి సి కె న్యూస్ ప్రతినిధి,:అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత మానవత్వానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సుంకర ఆనంద్ కు ఆమె ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందజేశారు. చిన్నతనం నుండి శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న ఆనంద్, కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి అనిత ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంద్ పరిస్థితిని చూసిన మంత్రి చలించి, తన సొంత నిధులతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ కొనుగోలు చేసి అందజేయడమే కాకుండా, కొంత నగదు సహాయం కూడా చేశారు. నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రై సైకిల్ను ఆనంద్ కు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ హోం మంత్రి అనిత గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ రాకతో పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది ...

హోం మంత్రి అనిత





సి కె న్యూస్ ప్రతినిధి,పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఓ నూతన అధ్యాయాన్ని హర్షల్ మిస్టర్ స్టీల్ ప్లాంట్ రాకతోప్రారంభించబోతుందని ఎన్డీయే కూటమి నేతలు తెలిపారు. నక్కపల్లిలోని మంత్రిగారి క్యాంప్ కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్డియే కూటమి నాయకుల సమావేశం జరిగింది.

హోం మంత్రి వంగలపూడి అనిత గారి కృషి ఫలితంగా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, ఆమె పేరు పాయకరావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని నాయకులు ప్రశంసించారు.

స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతానికి మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు పెరుగుతాయని, అనిత గారి నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని వెల్లడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రిగా చేసిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం మన్నారు. రాష్ట్రానికే తలమానికంగా నిలిచే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందన్నారు.

ఎన్నో ఎమ్మెస్ ఎం ఇ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని,నక్కపల్లి జంషెడ్పూర్ లాగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చెప్పారని మంత్రి అనిత తెలిపారు.

## ఈనెల 26 న నిరుద్యోగ యువతి, యువకులకుజాబ్ మేళా

ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి

సి కె న్యూస్ ప్రతినిధి,చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో %ణణఖ–+ఫ్% సమక్షంలో జాబ్ మేళాను తేదీ 26తేదీన నిర్వహించడం జరుగుతుంది. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు కావున ఈ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలనీ ఈ జాబ్ మేళా ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో యువతి, యువకులకు ఉచిత వసతి, శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతున్నది. కావున కళాశాలలో ఇంతకుముందు డిగ్రీ విద్యను పూర్తిచేసిన విద్యార్థిని,విద్యార్థులు మరియు ఈ పరిసర ప్రాంత యువతి, యువకులు మీయొక్క టెన్త్ ,ఇంటర్, డిగ్రీ , పీజీ మరియు తదితర చదువుల్లో ఉత్తీర్ణత సాధించిన ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలియపరుస్తూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి గారు ఒక ప్రకటనలో తెలిపారు.



# ఇండస్ట్రీలో ఆ హీరో ఎంత క్లోజ్ అంటే?



%-%హలో%-% తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన బ్యూటీ కల్యాణి ప్రియదర్శన్. తొలి సినిమాతోనే అమ్మడు విమర్శకుల ప్రశంసలందుకుంది. కానీ అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమైంది. హలో తర్వాత తమిళ, మలయాళ చిత్రాలకే పరిమితమైంది. అక్కడ మాత్రం బాగానే సక్సెస్ అయింది. కానీ గ్రాండ్ విక్టరీ మాత్రం తాజాగా సొంతం చేసుకుంది. %-%లోక యాప్టర్ 1%-% తో అమ్మడు భారీ విజయం అందుకోవడంతో సౌత్ లో కల్యాణి పేరు మారుమ్రో గిపోతుంది. ఇటీవల రిలీజ్ అయిన ఈ సినిమా వందల కోట్ల వసూళ్లు సాధించడంతో? ట్రెండింగ్ బ్యూటీగా మారింది.సోలో సక్సెస్ అమ్మడికి ప్రత్యేకమైన ఇమేజ్ ని తెచ్చి పెట్టింది. దీంతో అమ్మడు నటిగా మరింత బిజీ కానుందని తెలుస్తోంది. తెలుగులో కొత్త అవకాశాలు అందుకోవడానికి ఈ విజయం దోహదపడుతుంది. మరి ఈ బ్యూటీకి ఇండస్ట్రీ లో క్లోజ్ ఫ్రెండ్ ఎవరు అంటే? మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ పేరు చెప్పింది. దుల్కర్ అమ్మడికి ఎంత క్లోజ్ ఫ్రెండ్ అంటే? ఐదేళ్ల క్రితమే పరిచయమైన బాల్య స్నేహితుడంత గొప్పగా ఇద్దరు కొనసాగుతున్నట్లుగా తెలిపింది. కష్టమొచ్చినా? సంతోషం కలిగినా ఏ సెలబ్రేషన్ అయినా దుల్కర్ తోనే అంటోంది.కెరీర్ కి సంబంధించి సలహాలు తీసుకోవాలన్నా? తనను మాత్రమే అడుగుతానంది. ఇద్దరు రెగ్యులర్ గా కలు స్తుంటారు. రోజులో ఒక్కసారైన కలిసి మాట్లాడుకోవడం ఐదేళ్లగా బాగా అలవాటైన పనిగా తెలిపింది. అవసరమైతే చిన్న పిల్లగా మారిపోయి ఆటలు కూడా ఆడుకుంటామంది. మొత్తానికి దుల్కర్ అమ్మడికి గొప్ప స్నేహితుడని మాటల్ని బట్టి తెలుస్తోంది. మరి ఇద్దరి మధ్య స్నేహం ఎలా కుదిరిందంటే? ఐదేళ్ల క్రితం %-%వరణే ఆవశ్యమంద్%-% అనే చిత్రంలో కలిసి నటించారు. అప్పుడే దుల్కర్ పరిచయమయ్యాడు.అలా మొదలైన పరిచయం తక్కువ సమయంలోనే స్నేహితులుగా మారారు. సాధారణంగా ఇండస్ట్రీలో హీరో-హీరోయిన్ మధ్య స్నేహం అన్నది పెద్దగా కనిపించదు. ఏ సినిమాకు కలిసి పని చేసినా ఆ సినిమా వరకే పరిమితమవుతుం ది. ఆ తర్వాత ఎలాంటి రిలేషన్ షిప్ కనిపించవు. కానీ దుల్కర్ తరహాలోనే నాని, నితిన్, శర్వానంద్ లాంటి యంగ్ హీరోలు కూడా తాము పని చేసిన కొంత హీరోయిన్లతో స్నేహితులుగా కొనసాగడం కనిపిస్తుంటుంది.



# టైటానిక్ హీరోని వదిలేసి షారూఖ్ కోసం..



కింగ్ ఖాన్ షారూఖ్ అసాధారణ ఫాలోయింగ్ గురించి తెలిసిందే. కేవలం భారతదేశంలోనే కాకుండా అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాల్లోను అతడికి భారీగా అభిమానులు ఉన్నారు. పశ్చిమ దేశాలలో హాలీవుడ్ స్టార్లను మించిన ఫాలోయింగ్ అతడికి ఉందనడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. ఖాన్ నటించిన చాలా చిత్రాలు జర్మనీ - ఫ్రాన్స్ వంటి హిందీ మాట్లాడని దేశాలలో కూడా రికార్డు స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షించాయి. ఇటీవల దర్శకనిర్మాత- నటుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ.. తాను , షారుఖ్ ఒకే కార్యక్రమంలో ఉన్నప్పుడు హాలీవుడ్ స్టార్ లియోనార్డో డికాప్రియో అభిమానులు కూడా .. ఖాన్ కోసం ఇతరులను ఎలా విస్మరించారో తాను చూశానని వెల్లడించాడు. ఖాన్ ముందు ఇతర హీరోలు చిన్నబోతారని అనురాగ్ కశ్యప్ వెల్లడించారు.బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉన్నప్పుడు... డికాప్రియో కూడా అదే చోట ఉన్నారు.. కానీ అక్కడ షారూఖ్ చుట్టూ జనం అధికంగా ఉన్నారని కూడా అనురాగ్ వెల్లడించారు. ఖాన్ కి ఫిలింఫెస్టివల్ లో గొప్ప గుర్తింపు, గౌరవం ఉన్నాయని అన్నారు. అయితే ఇది అతడు దశాబ్దాలుగా నిర్మించుకున్న ఘన చరిత అని కూడా అన్నారు.

షారూఖ్ ప్రస్తుతం కింగ్ అనే చిత్రంలో నటిస్తున్నారు. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో షారూఖ్ కుమార్తె సుహానా ఖాన్ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. పఠాన్, జవాన్, డంకీ తర్వాత షారూఖ్ చేస్తున్న అసాధారణ ప్రయత్నమిది. మరోవైపు అనురాగ్ కశ్యప్ ఇటీవల బాలీవుడ్ ని వదిలేసి పూర్తిగా బెంగళూరుకే అంకితమయ్యారు. అతడు సౌత్ సినిమాలలో నటిస్తూ, దర్శకుడిగాను కొన్ని చిత్రాలను తెరకెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. అనురాగ్ దర్శకత్వం వహించిన నిశాంచి విడుదలకు సిద్ధమవుతోంది.